# Job chart of GCDO

- జిల్లాలో బాలికలు, స్త్రీల అక్షరాస్యత, జనాభాలో స్త్రీ పురుష నిష్పత్తి, పాఠశాలలో బాలికల నమోదు, జెండర్ గాప్, బడిబయటి బాలికల వివరాలతో మండలాల వారీగా ప్రొఫైల్ తయారు చేసి విశ్లేషించుట.
- జిల్లాకు సంబంధించిన ప్రత్యేక సమస్యలని గుర్తించడం (ఉదా: బాల్య వివాహాలు, మానవ అక్రమరవాణా మొ॥) ఈ సమస్యలకి ఎక్కువ vulnerableగా ఉన్న మండలాలని / ప్రాంతాలని గుర్తించి, ప్రత్యేక కార్యక్రమాలని చేపట్టడం.
- బాలికలకై వివిధ కార్యక్రమాలు చేబట్టే ఇతర ప్రభుత్వ శాఖలు (ఉదా: స్త్రీ శిశు సంక్షేమ శాఖ), ప్రభుత్వేతర సంస్థలతో సమన్వయం.
- బాలికల నమోదు, నిలకడ, గుణాత్మక విద్య మరియు బాలికల సాధికారతకి, సర్వతోముఖాభివృద్ధికి కావలసిన కార్యక్రమాలని రూపొందించి వార్షిక ప్రణాళికలో పొందుపరచి, అమలుపరచడం, సమీక్షించడం, నివేదికలని రూపొందించడం.
- పాఠశాలలోని బాలికల స్నేహపూర్వక (girl child friendly) వసతుల కల్పనకై, girl child friendly తరగతిగది నిర్వహణకై తగు చర్యలు చేపట్టడం - నెలకి కనీసం 4 పాఠశాలలోని బాలికల స్నేహపూర్వక వసతులని గుర్తించిన సవివర నివేదిక రూపొందించడం (బాలికల మరుగుదొడ్ల నిర్వహణ - నీటి వసతి, sanitary napkin disposalకై చెత్తబుట్టలు మొ॥)
- బాలికల నమోదులో, నిలకడలో ఆటంకముగా నున్న వివిధ కారకాలని గుర్తించి వాటి నివారణకై చర్యలు చేపట్టం (ఉదా: తోబుట్టువుల (సిబ్లింగ్) సంరక్షణ నుండి తప్పించుటకై ECEల ఏర్పాటు).
- బడిబయటి బాలికలని గుర్తించి కె.జి.బి.విలలో ఆర్.యస్.టి.సి.లు యన్.ఆర్.యస్.టి.సి.లలో చేర్పించడంలో ప్రముఖ పాత్ర వహించడము.

## కార్యక్రమాల వారీగా (intervention wise) GCDO విధులు

## NPEGEL

- ❖ బాలికల నమోదు, నిలకడ, విద్యాభివృద్ధికి, సర్వతోముఖాభివృద్ధికి అవసరమగు ఈ క్రింది (వివిధ) కార్యక్రమాలని మోడల్ క్లస్టర్ పాఠశాలల ద్వారా అమలుచేయుట, సమీక్షించడం.
- ❖ వృత్తి విద్యా కార్యక్రమాలుః వివిధ వృత్తి విద్యా నైపుణ్యాల గుర్తింపు, వృత్తి విద్యా శిక్షకుల శిక్షణ, తద్వారా బాలికలలో వృత్తి విద్యా నైపుణ్యాలు పెంపొందించుట.
- ❖ పాఠశాలల్లో వృత్తి విద్యా శిక్షణ అమలు, మేళాల నిర్వహణ.
- ❖ ప్రతి నెలా జరుగు Executive body సమావేశాలకి, మూడు నెలలకి ఒకసారి జరుగు General body సమావేశాలను పర్యవేక్షించడం, నెలలో కనీసం ఒక Executive body సమావేశానికి హాజరవడం.
- ❖ వివిధ బాలికల సాధికార కార్యక్రమాలని రూపొందించి, అమలుని పర్యవేక్షించడం - బాలికల సాధికారతకై ఏర్పడిన బాలికల క్లబ్బుల నిర్వహణ, బాలికలకి లలిత కళలు, యుద్ధ కళలు, స్పోకెన్ ఇంగ్లీష్ మొ॥ అంశాలలో శిక్షణా కార్యక్రమాలు.
- ❖ బాలికల నమోదు, నిలకడకి దోహదపడే, బాలికలకి సంబంధించిన సమస్యలు, అవకాశాలు, హక్కులు, బాధ్యతల గురించి అవగాహన కల్పించడానికి సమాజ చైతన్య కార్యక్రమాలు రూపొందించి నిర్వహించడం.
- ❖ మోడల్ క్లస్టర్ పాఠశాలలకి సకాలంలో నిధుల విడుదల అయ్యేటట్లు చూడడం.
- ❖ మోడల్ క్లస్టర్ పాఠశాలలని సందర్శించి, బాలికల అభివృద్ధికి, NPEGEL కార్యక్రమాల అమలుకి తగిన సలహాలు, సూచనలు అందజేయుట.
- ❖ మోడల్ క్లస్టర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రతీ 3 నెలలకు ఒకసారి సమీక్షా సమావేశాలు నిర్వహించడం. తగిన సూచనలు, సలహాలు అందించి బాలికల విద్యాభివృద్ధికి దోహదపడుట.

## పూర్వప్రాథమిక విద్యా కేంద్రాలు (ECEలు) ః

- ❖ 0-5 పిల్లల వివరాల సేకరణ, విశ్లేషణ, నిర్వహణ.

- అంగన్‌వాడీ కేంద్రాలు లేని ఆవాస ప్రాంతాలలో బడి ఈడు పిల్లలని sibling care నుండి తప్పించుటకు పూర్వప్రాథమిక విద్యా కేంద్రాల (ECE) ఏర్పాటు, పర్యవేక్షణ.
- పూర్వప్రాథమిక విద్యా కేంద్రాల శిక్షకులకి ఆట, మాట, పాట, కథ, సృజనాత్మకత, సంసిద్ధత అంశాలలో శిక్షణ అందించుట.
- నెలలో కనీసం 10 పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాల సందర్శన.
- పిల్లల హాజరు, శిక్షకుల హాజరు, జీతాల చెల్లింపుల పర్యవేక్షణ.

## KGBV

- బడిబయటి బాలికలని KGBVలలో నమోదు చేయుటకు సమాజచైతన్య కార్యక్రమాలని చేపట్టుట.
- KGBVలలో హాజరు, నమోదు వివరాల నిర్వహణ, ప్రతి నెలా రాష్ట్ర కార్యాలయానికి పంపుట.
- KGBVలలోని బాలికలకై వివిధ సాధికారిక కార్యక్రమాలని రూపొందించి అమలు చేయుట (goal setting / career counselling, వృత్తి విద్యా శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీష్, మార్షల్ ఆర్ట్స్, జెండర్ సెన్సిటైజేషన్, జీవన నైపుణ్యాలు మొ॥)
- KGBVలలో బాలికల తల్లులకై వివిధ అవగాహనా కార్యక్రమాలు - సంవత్సరంలో 3 సార్లు - term holidays ముందు రోజు - బాలికల అవసరాలు, అవకాశాలు, హక్కులు, బాధ్యతలు, చట్టాలు మొ॥ అంశ్యాలలో అవగాహన కల్పించుట.
- KGBVల సందర్శన నెలలో కనీసం 4 KGBVల సందర్శన, పర్యవేక్షణ, సలహాలు, సూచనలు అందించుట.

## బాలికల విద్య

- జిల్లా అవసరాలని, బాలికల ప్రొఫైల్‌ని బట్టి, జిల్లాలోని బాలికలకు సంబంధించిన ప్రత్యేక సమస్యలని బట్టి వివిధ కార్యక్రమాలని రూపొందించి, అమలుపరచి, పర్యవేక్షించడం.
- NPEGELలో చేపట్టబడుతున్న కార్యక్రమాలని NPEGEL లేని మండలాలకి విస్తరించడం.

**<u>ఇతరములు</u>**

- ❖ జిల్లా వార్షిక ప్రణాళిక తయారుచేయుటలో ప్రాజెక్టు అధికారికి సహకరించుట.
- ❖ ప్రతినెల 30వ తేదీలోగా రాబోయే నెల Tentative Tour Programmeను జిల్లా ప్రాజెక్టు అధికారికి సమర్పించి ఆమోదము పొందాలి.
- ❖ ప్రతీ నెల 5వ తేదీలోగా టూర్ డైరీని ప్రాజెక్టు అధికారికి సమర్పించుట.
- ❖ ప్రతీ నెల కనీసం 20 రోజులు టూర్ చేసి బాలికల విద్యాభివృద్ధిలో భాగంగా మోడల్ క్లస్టర్ పాఠశాలలు, కే.జి.బి.వి.లు, ఇ.సి.ఇ. కేంద్రాలను సందర్శించుట.